ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5 వరంగల్
మంగళవారం 30 సెప్టెంబరు 2025





ఉర్సు గుట్ట రంగలీల మైదానంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

# సంబరంగా సద్దుల పండుగ



- ఉత్సాహంగా పాల్గొన్న మహిళా లోకం
- వెల్లువలా పూలజాతర
- సప్తవర్ణ శోభితమైన పద్మాక్షి ప్రాంగణం
- ఉమ్మడి జిల్లాలో జోరుగా సద్దుల సందడి

7

# సమరానికి సై

## మోగిన స్థానిక ఎన్నికల నగరా

- అక్టోబరు 23, 27 తేదీల్లో రెండు విడతల్లో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు
- అక్టోబరు 31న, నవంబరు 4, 8 తేదీల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు
- నవంబరు 11న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల లెక్కింపు
- పోలింగ్ రోజునే గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాలు
- జిల్లాలో 11 మండలాలు, 323 గ్రామాల్లో ఏర్పాట్లు
- మొత్తం 2,753 వార్డుల్లో 3,83,738 మంది ఓటర్లు

6

## సకాలంలో రైతులకు ఎరువులు అందిస్తున్నాం

● వరంగల్ పీఏసీఎస్ చైర్మన్ ఇట్యాల హరికృష్ణ

పోచమ్మమైదాన్, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): పీఏసీఎస్ పరిధిలోని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సకాలంలో ఎరువులు అందిస్తున్నామని వరంగల్ పీఏసీఎస్ చైర్మన్ ఇట్యాల హరికృష్ణ అన్నారు. గ్రేటర్ వరంగల్ మూడో డివిజన్ ఆరెపల్లిలో సోమవారం వరంగల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాలకవర్గం గడువు పొడిగించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పైడిపెల్లిలో శిథిలావస్థకు చేరిన సంఘం కార్యాలయాన్ని తొలగించి నూతన కార్యాలయాన్ని నిర్మించేందుకు ఏకగ్రీవ తీర్మానం చేసినట్లు తెలిపారు. ఇందుకోసం రూ.ఐదు లక్షలు విరాళంగా ఇస్తున్నట్లు చైర్మన్ ప్రకటించారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో సంఘాన్ని మరింత అభివృద్ధి చేసి, రైతులకు మరిన్ని సంక్షేమ ఫలాలు అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు జన్ను స్వామిదాసు, జన్ను ఉల్లాస, పులిచేరు సారంగపాణి, కాడబోయిన భిక్షపతి, ఎల్లంశెట్టి వంశీ, జూలూరి శ్రీనివాస్, సీఈవో జాన్ దామోదర్, వ్యవసాయ అధికారులు రవీందర్‌రెడ్డి, వంశీకృష్ణ, గుమాస్తాలు శ్రీకాంత్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి మాతగా భద్రకాళి


సరస్వతి మాత అలంకరణలో దర్శనమిస్తున్న భద్రకాళి దేవి

వరంగల్ కల్చరల్, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): నగరంలోని భద్రకాళి దేవస్థానంలో కొనసాగుతున్న దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు మంగళవారం ఎనిమిదో రోజుకు చేరుకున్నాయి. ఆశ్వయుజ సప్తమి సందర్భంగా అమ్మవారికి ఉదయం 4 గంటలకు నిత్య పూజ నిర్వహించిన అనంతరం అమ్మవారిని సరస్వతి మాతగా అలంకరించి భక్తుల దర్శనానికి ఏర్పాట్లు చేశారు. అమ్మవారిని భద్రపీఠ సేవగా అశ్వవాహనంపై ఊరేగించారు. సోమవారం రాత్రి కాళరాత్రి దుర్గార్చన హోమాన్ని నిర్వహించారు. సరస్వతి మాత అలంకరణ మూల నక్షత్రం కావడంతో భక్తులు ఉదయాన్నే పెద్ద సంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అక్షరాభ్యాసాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో, ధర్మకర్తలు పాల్గొన్నారు. మధ్యాహ్నం, రాత్రి భద్రకాళి సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.

కాగా, బతుకమ్మ వేడుకలు సోమవారమా.. లేక మంగళవారమా అన్న విషయంలో స్పష్టత లేకపోవడంతో కొందరు సోమవారం భద్రకాళి అమ్మవారి దేవస్థానానికి బతుకమ్మలతో వచ్చారు. ఆలయ మాడవీధులతో పాటు వినాయక దేవాలయం వెనుక చెరువు గట్టు ప్రాంగణంలో వేడుకలు జరుపుకున్నారు. మరికొందరు ప్రధానార్చకులు భద్రకాళి శేషు చెప్పిన ప్రకారం మంగళవారం బతుకమ్మ వేడుకలు జరుపుకోవడానికి సిద్ధమవుతున్నారు.

## స్థానిక ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

### రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని

వరంగల్ కలెక్టరేట్, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల ప్రవర్తనా నియమావళి నిబంధనలను తూచ తప్పకుండా పాటించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సోమవారం ఆమె హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రాష్ట్రంలో రెండు దఫాలుగా ఎంపీటీసీ, జడ్పీటీసీ, మూడు దఫాలుగా సర్పంచ్ ఎన్నికలు జరుగుతాయని, ఎన్నికల నియమావళిని అనుసరిస్తూ రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు, వాల్‌రైటింగ్స్‌ను తొలగించాలని అన్నారు. గ్రామస్థాయిలో ఎన్నికలు నిర్వహించడానికి ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఎన్నికల నిర్వహణపై పీవోలు, ఏపీవోలకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఓటర్లను ప్రలోభపెట్టే అంశాలపై నిఘా పెంచి, ఫ్లయింగ్ స్క్వాడ్‌లను నియమించాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి గురించి ఎంపీడీవోలకు, తహసీల్దార్లకు శిక్షణ ఇవ్వాలన్నారు. నామినేషన్లు, కౌంటింగ్ ప్రక్రియపై సిబ్బందికి అవగాహన కల్పించి పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం కలెక్టర్ సత్యశారద మాట్లాడుతూ.. అధికారుల సమన్వయంతో ఎన్నికలను పకడ్బందీగా నిర్వహిస్తామన్నారు. జిల్లాలో అక్టోబరు 23న మొదటి విడత ఎన్నికల్లో 5 జడ్పీటీసీ, 64 ఎంపీటీసీ స్థానాలకు, అక్టోబరు 27న రెండో విడత ఎన్నికల్లో 6 జడ్పీటీసీ, 66 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. అదేవిధంగా మొదటి విడతలో 5 మండలాల్లో 157 సర్పంచు, 1350 వార్డు మెంబర్లకు, రెండవ విడతలో 6 మండలాల్లో 160 సర్పంచ్, 1404వార్డు సభ్యులకు ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. మొత్తంగా జిల్లాలోని 317 గ్రామ పంచాయతీలలో 2754 వార్డులకు ఎన్నికలు నిర్వహిస్తామని, ఇందుకోసం నోడల్ అధికారులతో సమీక్ష నిర్వహించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డీసీపీ అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీపీవో కల్పన వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# నగరంలో సద్దుల సంబరాలు

● జనసంద్రమైన బెస్తం చెరువు ప్రాంగణం

శంభునిపేట, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): నగరంలోని రంగశాయిపేటలో సోమవారం సద్దుల బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. బతుకమ్మ వేడుకల్లో 9వ రోజైన సోమవారం రంగశాయిపేట బెస్తం చెరువు వద్ద సద్దుల పండుగను కన్నుల పండుగగా జరుపుకున్నారు. 41,42,43 డివిజన్‌లకు చెందిన మహిళలు బతుకమ్మలతో వచ్చి తమ ఇష్ట దైవం గౌరమ్మను కొలిచి గంగమ్మ ఒడికి చేర్చారు. కాకతీయ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, జాతీయ అవార్డు గ్రహీత మండల నరసింహారాములు ఆధ్వర్యంలో బతుకమ్మ, పాటల పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన మహిళలకు బహుమతులు అందించారు. ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ హాజరై మాట్లాడారు. బతుకమ్మ పోటీలు నిర్వహించిన కాకతీయ సేవా సమితిని అభినందించారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా జక్కం దామోదర్, ఎలుగు రవి కుమార్, బొలిశెట్టి రవికుమార్, కోల రాము, మానుపాటి వెంకటేష్ వ్యవహరించారు. ఈ వేడుకల్లో మామునూరు సీఐ రమేష్, ఎస్ఐ శ్రీకాంత్, కార్పొరేటర్‌లు గుండు చందనపూర్ణచందర్, ఈదురు అరుణ విక్టర్, పోశాల పద్మస్వామి, పీఏసీఎస్ చైర్మన్ కేడల పద్మజనార్దన్, బీజేపీ జిల్లా నాయకులు కర్నె రవీందర్, కొండ్రెడ్డి నవీన్ రెడ్డి, కేడల చంద్రశేఖర్, బొల్లెపల్లి రాజు, రాజశేఖర్, దామెరకొండ కర్ణాకర్ కేడల మల్లేశం, పోశాల మల్లికార్జున్, అనుమాండ్ల రమేష్ పాల్గొన్నారు.

శంభునిపేట, గణేష్‌నగర్, రాంగోపాలపురం ప్రాంతాల ప్రజలు మంగళమ్మ కుంట వద్ద బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

41వ డివిజన్ ఖిలా వరంగల్ కోట మిల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్ వద్దగల మాల అగర్త చెరువు వద్ద బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ పోశాల పద్మస్వామి బతుకమ్మతో వెళ్ళి సంబరాల్లో పాల్గొన్నారు.


రంగశాయిపేట బెస్తం చెరువు వద్ద బతుకమ్మ వేడుకలు

### ఇబ్బంది పడిన మహిళలు...

బెస్తం చెరువు వద్ద మహిళలు ఇబ్బందిపడ్డారు. చెరువు మత్తడి నీరు రోడ్డుపైకి రావడంతో బురద నీటిలో నడవాల్సి వచ్చింది. బతుకమ్మ ఆడుకునే సమయంలో పలుమార్లు విద్యుత్ అంతరాయం ఏర్పడడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. మిల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్ వద్ద సైతం వెళ్ళే మార్గంలో బురద నీరు ఉండటంతో పోలీసులు డస్ట్ పోయించారు.

**వరంగల్ సిటీ:** నగరంలోని 20వ డివిజన్ కాశిబుగ్గ చిన్నవడ్డేపల్లి చెరువు సమీపంలో స్థానిక కార్పొరేటర్ గుండేటి నరేంద్రకుమార్ ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చి ఆడిపాడారు. రంగురంగుల బతుకమ్మలతో ఈ ప్రాంతమంతా పూలవనంగా మారిపోయింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ నరేంద్రకుమార్ మాట్లాడుతూ.. బల్దియా అధికారులకు చెప్పి మహిళలకు ఏ ఇబ్బంది కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయించామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య, మాజీ కార్పొరేటర్ బయ్య స్వామి, మాజీ కౌన్సిలర్ దూపం సంపత్ తదితరులు పాల్గొన్నారు.

**ఖిలావరంగల్:** పూలనే దేవుళ్ళగా పూజించే గొప్ప సంస్కృతి, సంప్రదాయం మనదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ అన్నారు. సోమవారం 34,35,36,18వ, డివిజన్‌ల మహిళలు మెట్లబావి, శివనగర్ బతుకమ్మ ఆటస్థలం, కట్టమల్లన్న దేవాలయం వద్ద సద్దుల బతుకమ్మ పండుగను మహిళలు ఘనంగా జరుపుకున్నారు. ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ మాట్లాడుతూ.. గడ్డి పోసను కూడా గౌరమ్మగా భావించి, గౌరవించే ఉదాత్తమైన పండుగ మన బతుకమ్మ అని అన్నారు. అనంతరం కట్టమల్లన్న చెరువు వద్ద బతుకమ్మ ఆడిన మహిళలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో 18, 34, 35 డివిజన్ల కార్పొరేటర్లు వస్కుల బాబు, దిడ్డి కుమారస్వామి, సోమిశెట్టి ప్రవీన్, ధనమ్మైసమ్మ దేవాలయ అధ్యక్షుడు తోట బాబు, పంచముఖనాగేంద్రస్వామి దేవాలయం అర్చకుడు శివశ్రీ భోగే శ్వరశాస్త్రి, పోపా తెలంగాణ అధ్యక్షుడు శామంతుల శ్రీనివాస్, గజ్జెల లింగమూర్తి, పగడాల సతీష్, పెద్దూరి పెద్దన్న, గడ్డం రవి, పైట్ల గణేష్, స్థానిక నాయకులు, మహిళలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



రంగశాయిపేటలో ప్రథమ బహుమతి అందిస్తున్న గంటా రవి కుమార్


జనసంద్రమైన బెస్తం చెరువు


బతుకమ్మ వేడుకల సందర్భంగా మాట్లాడుతున్న గుండేటి నరేంద్రకుమార్



మెట్లబావి వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు

## మాడవీధుల్లో నేడు సద్దుల బతుకమ్మ

వరంగల్ కల్చరల్, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): సద్దుల బతుకమ్మ పండుగను కొన్ని ప్రాంతాల్లో సోమవారమే జరుపుకోగా, మిగిలిన ప్రాంతాల్లో మంగళవారం జరుపుకోవాడానికి ఏర్పాట్లు చేసుకున్నారు. అష్టమి తిథి సూర్యోదయ కాలంలో బ్రహ్మీ ముహూర్తం మంగళవారం ఉండడంతో పాటు భద్రకాళి అమ్మవారి జన్మదినోత్సవం రోజునే బతుకమ్మ పండుగను జరుపుకోవడం సంప్రదాయంగా వస్తోంది. కాగా, ఇప్పటికే భద్రకాళి మాడవీధులను కలెక్టర్, ఎమ్మెల్యేలు, మంత్రి కొండా సురేఖ పరిశీలించి మాడ వీధుల ప్రాంగణంలో బతుకమ్మ వేడుకలు వైభవంగా నిర్వహించాలని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అయినప్పటికీ సోమవారం సాయంత్రం వరకు కూడా ఏర్పాట్లు చేయలేదు. విద్యుత్ లైట్లు, సౌండ్ సిస్టం, నీటి వసతి ఏర్పాటు చేయకపోవడంతో భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# సరస్వతీ నమోస్తుతే..

### ఆలయాల్లో అమ్మవారి మూలనక్షత్రం పూజలు


కనకదుర్గ ఆలయంలో సరస్వతీ మాతగా దర్శనమిస్తున్న అమ్మవారు


రంగశాయిపేటలో సరస్వతి రూపంలో దర్శనమిస్తున్న అమ్మవారు

వరంగల్ కల్చరల్, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): నగరంలో దేవి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. సోమవారం మూల నక్షత్రం సందర్భంగా అమ్మవారిని సరస్వతి మాతగా అలంకరించి భక్తుల దర్శనానికి ఏర్పాటు చేశారు. నగరంలోని అన్ని దేవాలయాల్లో చండీ హోమాలు, కుంకుమ పూజలు, అన్నదానాలు, శ్రీలలితా సహస్ర నామ పారాయణాలు నిర్వహించారు. శంకరమఠంలోని శారద మాతను ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ములుగురోడ్‌లోని శ్రీగణపతి సచ్చిదానంద వరద దత్తక్షేత్రంలో మహాలక్ష్మి అమ్మవారిని సరస్వతి మాతగా అలంకరించి పూజలు చేశారు. ఎంజీఎం సెంటర్‌లోని శ్రీరాజరాజేశ్వరి దేవిని సరస్వతి మాతగా అలంకరించి పూజలు నిర్వహించారు. కాకతీయ థియేటర్ సెంటర్‌లో, రామన్నపేట గాంధీ విగ్రహం సెంటర్‌లో, దేవి నవరాత్రి విగ్రహాల వద్ద ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నదానాలను ప్రారంభించారు.

### పైడిపల్లిలో మహా అన్నదానం ..

పోచమ్మమైదాన్: గ్రేటర్ వరంగల్ నగరంలోని మూడో డివిజన్ పైడిపెల్లిలో శ్రీ భద్రకాళి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, హోమం నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి హోమంలో పాల్గొన్నారు. స్థానిక కార్పొరేటర్ జన్ను షిభారాణిఅనిల్, కాంగ్రెస్ నాయకుడు జన్ను అనిల్‌కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఉత్సవ సమితి నిర్వాహకులు జన్నుశంకర్, కన్నెబోయిన నాగరాజుయాదవ్, బోయిని యాకయ్య, బొల్లం లక్ష్మణ్, లింగం వరుణ్, బొల్లం రాకేష్, కంది అఖిల్, మాడూరి సురేష్, మంద చరణ్, బోయిని రాజేష్, బొల్లం రాజేష్, రవి, నీరుపెల్లి చందు, లింగం సునీల్, జన్ను అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**శంభునిపేట:** రంగశాయిపేటలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. రంగశాయిపేటలోని గాంధీ విగ్రహం వద్ద వీరాంజనేయ యూత్ అసోసియేసన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భాగంగా సోమవారం వెలిదె భార్గవ శర్మ మహాగౌరి పూజలు చేశారు. మూల నక్షత్రం కావటంతో అమ్మవారు సరస్వతీ దేవీగా దర్శనమిచ్చారు. కాశీ విశ్వేశ్వర వీరాంజనేయస్వామి ఆలయంలో అక్షరాభ్యాసం, గాజుల అలంకరణ, పవలింపు సేవ నిర్వహించారు. రంగశాయిపేటలోని జెండా గద్దె వద్ద శివపుత్ర యూత్ ఆధ్వర్యంలో, రామాలయంలో మహిళా భక్తుల ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయినగర్ కాలనీ, విశ్వనాథ కాలనీల్లో మండపాల వద్ద అమ్మవారిని భక్తులు కొలిచారు. ఈ వేడుకల్లో భవానీ దీక్షాదారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**కరీమాబాద్:** కరీమాబాద్ ఎస్ఆర్ఆర్‌తోటలో దేవినవరాత్రి వేడుకలను నిర్వాహకులు ఘనంగా నిర్వహిస్తున్నారు. కనకదుర్గ దేవాలయంలో సోమవారం అమ్మవారు సరస్వతి మాతగా దర్శనమిచ్చారు. అర్చకులు పాలకుర్తి అంజనేయశర్మ ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఏడు రోజులుగా జరుగుతున్నటువంటి కార్యక్రమాల్లో వందలాది మంది భక్తులు ఆలయానికి వచ్చి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో చండీ హోమం, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహించారు.


పైడిపల్లిలో అన్నదానం చేస్తున్న ఉత్సవ సమితి నిర్వాహకులు


శంకర మఠంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

## సమరానికి సై

● మోగిన స్థానిక ఎన్నికల నగరా

మామునూరు, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): వరంగల్ జిల్లాలో పల్లెపోరుకు రంగం సిద్ధమైంది. ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికలకు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం సోమవారం షెడ్యూల్‌ను విడుదల చేసింది. మొదట ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించి, ఆ తర్వాత వార్డులు, సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని ఈసీ నిర్ణయించింది. అక్టోబర్ 9న ఎన్నికల ప్రక్రియ ప్రారంభమై నవంబర్ 11న ముగుస్తుంది. అక్టోబర్ 23న ఎంపీటీసీ, జడ్పీటీసీ తొలి విడత పోలింగ్, 27న రెండో విడత పోలింగ్ ఉంటుంది. ఈ క్షణం నుంచే ఎన్నికల నిబంధనలు అమలులోకి వస్తాయని ఎన్నికల అధికారి పేర్కొన్నారు. అక్టోబరు 9 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది.

వరంగల్ జిల్లాలో 11 మండలాలు, 323 గ్రామాలు, 2,753 వార్డులు ఉండగా 3,83,738 మంది ఓటర్లు ఉన్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను రెండు విడతల్లో నిర్వహిస్తారు. అక్టోబర్ 9వ తేదీన ఎంపీటీసీ నామినేషన్లు స్వీకరించి 23న ఎన్నికలు నిర్వహిస్తారు. అదేవిధంగా అక్టోబర్ 13న జడ్పీటీసీ నామినేషన్లు స్వీకరించి 27న ఎన్నికలు నిర్వహిస్తారు. ఇక పంచాయతీ ఎన్నికలు మూడు విడుతలుగా నిర్వహిస్తారు. మొదటి విడత అక్టోబరు 17న నామినేషన్లు స్వీకరించి 31న ఎన్నికలు నిర్వహిస్తారు. రెండో విడతలో అక్టోబరు 21న నామినేషన్లు స్వీకరించి నవంబర్ 4న పోలింగ్, మూడో విడత అక్టోబర్ 25 న నామినేషన్ల స్వీకరణ చేపట్టి నవంబరు 8న ఎన్నికలు నిర్వహించి అదే రోజు ఫలితాలు ప్రకటిస్తారు. నవంబరు 11న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఫలితాలు ప్రకటిస్తారు.

జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగడంతో గ్రామ పంచాయతీలు, వార్డులు, ఓటర్ల జాబితాను జిల్లా యంత్రాంగం సిద్ధం చేసింది. కాగా 2024 ఫిబ్రవరి 1న సర్పంచులు, జూన్ 31న ఎంపీటీసీల పదవీ కాలం ముగిసింది. అప్పటినుంచి గ్రామాలలో అధికారుల పాలన సాగుతోంది. ప్రస్తుతం పంచాయతీలలో ఆశావహుల సంఖ్య పెరిగే అవకాశాలు ఉన్నాయి.

# రావణవధకు ఘనంగా ఏర్పాట్లు


పనులను ప్రారంభిస్తున్న తూర్పుకోట ఉత్సవ కమిటీ

ఖిలావరంగల్, సెప్టెంబరు 29(ఆంధ్రజ్యోతి): అక్టోబర్ 2న, జరిగే దసరా, రావణవధ వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని తూర్పుకోట బతుకమ్మ, దసరా ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షురాలు వెల్పుగొండ సువర్ణ -సురేష్ అన్నారు. సోమవారం రావణవధ ప్రతిమను ఏర్పాటు చేసేందుకు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తూర్పుకోట అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో బతుకమ్మ, దసరా కమిటీ ఏర్పాటు చేసుకొని ఘనంగా రావణవధ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తామన్నారు. 2023 నుంచి 2025 వరకు తూర్పుకోటలో ప్రభుత్వ ఉద్యోగం సాధించిన యువతీ, యువకులతో పాటు సుమారు 20 మంది వివిధ విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న వారిని ఘనంగా సన్మానిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు కందిమళ్ళ మహేష్, బోయిని దూడయ్య, వనపర్తి ధర్మరాజు, గన్నారపు రమేష్, సుంచు జగదీశ్వర్, బొలుగొడ్డు శ్రీనివాస్, సంగరబోయిన చందర్, మేకల కుమార్, పోశాల శ్రీనివాస్, అర్శం రాంబాబు, చింతం రమేష్, బిక్క కిషోర్, పెసరు కుమార్, సుంచు వీరన్న, సిరబోయిన వాసుదేవ్, ఏసిరెడ్డి రమేష్, బేర నరేందర్, వనపర్తి కరుణాకర్, శే ఖర్, ప్రమోద్, ప్రతాప్, కమలాకర్, రాజమల్లు, అమృత్, కిరణ్, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

### బతుకమ్మ మైదానాలు సిద్ధం..

తెలంగాణ ఆడపడుచుల అతిపెద్ద పండుగ సద్దుల బతుకమ్మ పండుగకోసం మైదానాల వద్ద ఏర్పాట్లు పూర్తి చేశారు. మంగళవారం నిర్వహించే వేడుకల కోసం సోమవారం 18,34,35,37,38 డివిజన్‌లలో పనులను పూర్తి చేశారు. పడమర, మధ్యకోట, తూర్పుకోటలతో పాటు శివనగర్ విద్యుత్‌సబ్‌స్టేషన్, మెట్లబావి, క్రిస్టియన్‌కాలనీలోని కట్టమల్లన్న దేవాలయం వద్ద బారికేడ్లను ఏర్పాటు చేశారు. నగరపాలక సంస్థ, విద్యుత్, నీటిపారుదలశాఖ, రెవెన్యూ, వైద్య, పోలీస్, వివిధశాఖాధికారుల ఆదేశాలతో సిబ్బంది, కూలీలు మైదానాలను చదును చేశారు. విద్యుత్‌దీపాలు, ఫోకస్ లైట్ల ఏర్పాటు, తాగునీరు, వైద్య సౌకరం, పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలను స్థానిక కార్పొరేటర్లు వస్కుల బాబు, దిడ్డి కుమారస్వామి, సోమిశెట్టి ప్రవీణ్, వెల్పుగొండ సువర్ణ-సురేష్, బైరబోయిన ఉమా-దామోదర్ యాదవ్ తదితరులు పర్యవేక్షించారు.


ఖిలావరంగల్‌లో సిద్ధమైన బతుకమ్మ మైదానం



హనుమకొండలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



వరంగల్ ఉర్సు గుట్ట రంగలీలా మైదానంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



హనుమకొండలో వాయినం ఇచ్చిపుచ్చుకుంటున్న మహిళలు

# సంబరంగా సద్దుల పండుగ

- ఉత్సాహంగా పాల్గొన్న మహిళా లోకం
- వెల్లువలా పూల జాతర
- సప్తవర్ణ శోభితమైన పద్మాక్షి ప్రాంగణం
- ఉమ్మడి జిల్లాలో జోరుగా సద్దుల సందడి



వరంగల్‌లో బతుకమ్మను వదులుతున్న యువతి

హనుమకొండ కల్చరల్, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): తొమ్మిది రోజుల పాటు ఆట పాటలతో సాగిన బతుకమ్మల ప్రధాన ఘట్టమైన సద్దుల సందడితో ఉమ్మడి జిల్లా పులకరించి పోయింది. సోమవారం ఉమ్మడి వరంగల్ జిల్లాలో సద్దుల బతుకమ్మ వేడుకలను మహిళలు సంబురంగా జరుపుకున్నారు. పల్లెలు, పట్టణాలనే తేడా లేకుండా మహిళలంతా సమైక్యతను ప్రదర్శిస్తూ తటాకాల వద్దకు చేరుకొని ఆటపాటలతో సందడి చేస్తూ సద్దుల పర్వానికి శ్రీకారం చుట్టారు.

నగరంలోని హనుమకొండలో ప్రధానమైన పద్మాక్షి ఆలయ పరిసరాలకు సాయంత్రం 4 గంటల నుంచే మహిళలు బతుకమ్మలతో రావడం మొదలైంది. నగరంలోని బ్రాహ్మణవాడ, కుమార్‌పల్లి, కొత్తూరు, రాగన్న దర్వాజ, మచిలిబజార్, ఎక్సైజ్‌కాలనీ, రెవెన్యూ కాలనీ, కిషన్‌పురా తదితర అనేక ప్రాంతాల నుంచి మహిళలు జట్లు జట్లుగా పద్మాక్షి ప్రాంగణానికి 7 గంటల వరకుకూడా వస్తూ కనిపించారు. తీరొక్క పూలతో సందడి చేసిన బతుకమ్మలపై గౌరమ్మలను కొలువుదీర్చి అందంగా పేర్చిన బతుకమ్మలను చేబూని పద్మాక్షి ప్రాంగణానికి తరలివెళ్లారు. సద్దుల సంబరాల కోసం అధికార యంత్రాంగం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది. పోలీసు యంత్రాంగం మహిళా పోలీసులను రంగంలోకి దింపి బందోబస్తు నిర్వహించారు. నగరపాలక సంస్థ విద్యుత్ దీపాలను ఏర్పాటు చేసింది.





## అన్ని దారులు పద్మాక్షి వైపే

నగరంలోని అన్ని ప్రాంతాల నుంచి వేలాదిగా మహిళలు పద్మాక్షి ప్రాంగణానికి తరలివచ్చారు. వరంగల్‌లోని పోతన ఆడిటోరియం, ప్రసిద్ధ భద్ర కాళి ఆలయ ప్రాంగణం, ఉర్సు కరీమాబాద్‌లోని రంగలీలా మైదానం, వరంగల్ కోట, కాజీపేటలోని వడ్డెపల్లి చెరువుకట్ట, కాశీబుగ్గలోని కోటి లింగాల దేవాలయం. కీర్తినగర్‌లోని కట్టమల్లయ్య ఆలయ ప్రాంగణం, సోమవారం నాటి సద్దుల బతుకమ్మ వేడుకలకు వేదికలుగా నిలిచాయి. వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి వరంగల్ పోతన నగర్‌లో, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి సతీమణి నీలిమా వడ్డెపల్లి, దేవాదాయ శాఖ ఏసీ రామాల సునీత భద్రకాళిలో, వినయ్‌భాస్కర్ సతీమణి రేవతి రడ్డెపల్లిలో బతుకమ్మలను ఆడారు. వీనితో పాటు అనేక మంది అధికారులు కూడా సంప్రదాయంగా నగరంలో జరిగిన సద్దుల వేడుకల్లో పాల్గొన్నారు.

## వాయినాలు

సద్దుల బతుకమ్మలను తటాకంలో నిమజ్జనం చేసే ముందు 'తంగేడు పూవుల్ల చందమామ, మల్లెప్పుడొస్తావు చందమామ' అని పాడుకుంటూ మాయమ్మ లక్ష్మీ దేవి పోయిరావమ్మా అంటూ పిండితో చేసిన ప్రమిదలో నూనె పోసి వెలిగించిన జ్యోతులను నిమజ్జనానికి ముందు బతుకమ్మలపై అలంకరింపజేసి నిమజ్జనానికి తరలించారు. అలా నీటిలో తేలియాడే దీప కాంతులతో ఆ ప్రాంతమంతా ప్రత్యేక శోభను సంతరింపజేసుకుంది. బతుకమ్మలను అనేక మంది మహిళలు వాహనాలపై కూడా తరలించిన దృశ్యాలు కనిపించాయి. పద్మాక్షి మైదాన ప్రాంతమంతా మహిళల పాటలు వినిపించకుండా డీజే పాటల హోరు ప్రతిధ్వనించింది. బతుకమ్మలను నిమజ్జనం చేసే ముందు మహిళలు వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు. ఇంటి వద్ద చేసిన పిండి వంటలను వాయినాలు ఇచ్చి పసుపు కుంకుమలను ముత్తైదువలకు ఇస్తూ సద్దులను పంచే దృశ్యాలు బతుకమ్మల సంస్కృతిని చాటాయి. అలాగే, ఉమ్మడి జిల్లాలోని మహబూబాబాద్, వరంగల్, జనగామ, ములుగు, భూపాలపల్లి తదితర జిల్లా కేంద్రాలతోపాటు ఉమ్మడి జిల్లాలోని అన్ని గ్రామీణ ప్రాంతాల్లోనూ సద్దుల వేడుకలు సోమవారమే ఆడంబరంగా జరుపుకున్నారు. నగరంలోని అనేక అపార్ట్‌మెంట్‌లలో మహిళలు బతుకమ్మలను సందడిగా ఆడుకున్నారు.



హనుమకొండ పద్మాక్షి ఆలయ ప్రాంగణంలో..



హనుమకొండలో



బతుకమ్మను నీటిలో వదులుతున్న మేయర్ సుధారాణి





వరంగల్‌లో బతుకమ్మను ఎత్తుకొని వస్తున్న మహిళలు



జనగామ జిల్లా పాలకుర్తిలో మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



జనగామ జిల్లా కేంద్రం బతుకమ్మ కుంట మైదానంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



భూపాలపల్లి పట్టణంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం పస్రాలో బతుకమ్మ వేడుకలు



మహబూబాబాద్ జిల్లా మరిపెడలో బతుకమ్మను ఎత్తుకున్న ప్రభుత్వ విప్ రాంచంద్రునాయక్



మహబూబాబాద్ బతుకమ్మ విగ్రహం వద్ద ఎమ్మెల్యే మురళీనాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు



వరంగల్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



హనుమకొండలో



వరంగల్‌లో బతుకమ్మతో యువతి..



వరంగల్‌లో బతుకమ్మతో వస్తున్న మహిళ



భూపాలపల్లి జిల్లా టేకుమట్లలో బతుకమ్మ వేడుకలు

## జఫర్‌గడ్ ఎస్సై రాంచరణ్ సస్పెన్షన్

వరంగల్ క్రైం, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధి వెస్ట్‌జోన్‌లోని జఫర్‌గడ్ ఎస్సై రాంచరణ్‌ను సస్పెండ్ చేస్తూ సీపీ సన్‌ప్రీత్‌సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. అవినీతికి పాల్పడడంతో పాటు బాధితులకు సకాలంలో న్యాయం చేయకపోవడం, భూ వివాదాల్లో జోక్యం చేసుకుంటున్నాడని పలువురు బాధితులు సీపీకి ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో విచారణ అనంతరం సస్పెండ్ చేస్తూ సీపీ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన స్థానంలో సుబేదారి ఎస్సై రామారావును నియమించారు.

## అదనపు ప్రభుత్వ న్యాయవాదిగా అమృతరావు నియామకం



వరంగల్ లీగల్, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : వరంగల్ జిల్లా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి కోర్టు అదనపు ప్రభుత్వ న్యాయవాదిగా (అసిస్టెంట్ గవర్న మెంట్ ప్లీడర్) రొడ్డ అమృతరావును నియమిస్తూ ప్రభు త్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు సోమవారం ప్రకటన విడుదల చేశారు. ఈ పదవిలో ఆయన మూడు సంవత్సరాలపాటు కొనసాగుతారని ఉత్తర్వులో పేర్కొన్నారు. ఆయన వరంగల్ జిల్లా కోర్టులో గత 20 సంవత్సరాలుగా న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్నారు. ఆయన ఎంపికపట్ల పలువురు న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు.

## బతుకమ్మ సంబురాల్లో చిన్నారికి ఫిట్స్

వరంగల్ క్రైం, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : హనుమకొండ పద్మాక్షిగుట్ట వద్ద సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకల్లో 18 నెలల చిన్నారికి ఫిట్స్ వచ్చి పడిపోయింది. హనుమకొండ ఎస్సై కిషోర్ హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. కొత్తూర్‌జెండాకు చెందిన సింధుప్రియ తన ఇద్దరు పిల్లలతో సద్దుల బతుకమ్మ వేడుకలకు హాజరైంది. అప్పటికే అనారోగ్యంతో ఉన్న అక్షిత 18 నెలల చిన్నారికి ఫిట్స్ వచ్చి స్పృహ తప్పడంతో అక్కడే ఉన్న ఎస్సై కిషోర్ చిన్నారిని తన భుజంపై వేసుకొని వస్తుండగా కానిస్టేబుల్ రమణాకర్ ద్విచక్రవాహనానికి దారి ఇచ్చేందుకు వేలాదిగా ఉన్న మహిళలను జరుపుకుంటూ ద్విచక్ర వాహనం ముందు హనుమకొండ బస్టాండ్‌కు వెళ్లే మార్గంలో ఉన్న ఆంజనేయ దేవాలయం వరకు పరుగెత్తుకుంటూ వచ్చా డు. అక్కడే సమీపంలోని ఆస్పత్రిలో చేర్పించగా వైద్యులు పరీక్షించి వైద్యం అందించారు. ప్రస్తుతం చిన్నారి ఆరోగ్యం నిలకడగా ఉంది.



ఆస్పత్రిలో చిన్నారిని చేర్పించిన ఎస్సై కిషోర్

## దుర్గామాత అలంకరణలో సద్దుల బతుకమ్మ

బయ్యారం, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : సద్దుల బతుకమ్మ వేడుకల్లో భాగంగా సోమవారం మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో దుర్గామాత ఆకారంలోని ఓ బతుకమ్మ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. స్థానిక కాకతీయ నగర్‌కు చెందిన మారం హైమావతి అనే మహిళా దుర్గామాత ఆకారంలో రంగు రంగు పూలతో బతుకమ్మను పేర్చింది. వినూత్నంగా ఆలోచించి శిరస్సుతో పాటు ఏడు చేతుల్లో ఏడు బతుకమ్మలను పేర్చారు. కాగా గాంధీ సెంటర్‌లోని వేడుక వద్దకు వచ్చిన దుర్గామాత ఆకారంలోని సద్దుల బతుకమ్మను చూసిన ప్రజలు, మహిళలుకు సాక్షాత్తు దుర్గామాతే వేడుకలకు వచ్చిందా.. అన్నట్లు చర్చించుకున్నారు. దీంతో పలువురు మహిళలు బతుకమ్మతో సెల్ఫీ తీసుకున్నారు.



బయ్యారంలో దుర్గామాత అలంకరణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన సద్దుల బతుకమ్మ

## విధులు.. బాధ్యత



మానుకోట ఎన్టీఆర్ స్టేడియం బతుకమ్మ వేడుకల్లో ఓ మహిళా కానిస్టేబుల్ చిన్నారిని ఎత్తుకుని మరీ విధులు నిర్వహించింది. ఒకవైపు విధులు.. మరోవైపు చిన్నారి బాధ్యతలు చూస్తూ ఆదర్శ మహిళగా నిలిచింది.

**- మహబూబాబాద్ ఎడ్యుకేషన్**

## 6న మందకృష్ణకు సన్మానం

కేయూ క్యాంపస్, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): అక్టోబరు 6న కేయూలో ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగను సన్మానించనున్నట్లు కేయూ మాదిగ ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పోడేటి శ్రీనివాస్, ఎన్.సుజాత తెలిపారు. ఈ మేరకు సోమవారం కేయూ గెస్ట్‌హౌస్‌లో ఎంఈఎఫ్ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్, సుజాతలు మాట్లాడారు. సమాజంలో ఎస్సీ ఉపకులాల వర్గీకరణ సాధించి అసమానతలను తొలగించేందుకు కృష్ణమాదిగ కృషి గొప్పదన్నారు. పద్మశ్రీ పురస్కారం లభించడం అణగారిన వర్గాలకుదక్కిన గౌరమన్నారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నేతలు రాజనీతిశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సంకినేని వెంకట్, మంద శ్యామ్, సుమన్, మహర్షి, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## సత్తా చాటిన రైతు బిడ్డ

రఘునాథపల్లి, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): రైతు బిడ్డ గ్రూప్-2లో సత్తాచాటింది. జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం కోమల్ల గ్రామానికి రైతు మల్లారెడ్డి కూతురు కంసాని శ్రావణి (చెవిటి) గ్రూప్-2లో 185 ర్యాంక్ సాధించి రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్ శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం సాధించింది. రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్ శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న శ్రావణి, గ్రూపు-2లో సత్తా చాటింది.



## గ్రూపు-1లో సత్తా చాటిన అరుంధర్‌రావు



నర్మెట, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): గ్రూపు-1 పరీక్షల్లో సత్తా చాటి గద్దల అరుంధర్ రావు ఎంపీడీవోగా ఉద్యోగ అర్హత సాధించాడు. నర్మెట మండలంలోని గండిరామవరం గ్రామానికి చెందిన అమృతరావు - కవిత న్యాయవాదుల దంపతుల పెద్ద కుమారుడు అరుంధర్ రావు హైదరాబాద్‌లోని నారాయణ స్కూల్‌లో పదో తరగతి, నారాయణ కాలేజ్‌లో ఇంటర్, శ్రీనగర్‌లో ఎన్ఐటీ చేశాడు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగానికి వెళ్లకుండా యూపీఎస్సీకి ప్రిపేర్ అయ్యాడు. ఈ క్రమంలోనే గ్రూపు-1 పరీక్షను 2024 అక్టోబర్‌లో రాశాడు. తాజాగా వెలువడిన గ్రూపు-1 ఫలితాల్లో 664 ర్యాంక్ సాధించి ఎంపీడీవోగా అర్హత పొందాడు.

## గ్రూపు-2లో మెరిసిన కావేరి



నర్మెట, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన గ్రూపు-2 ఫలితాల్లో నర్మెట మండలంలోని వెల్దండ గ్రామానికి చెందిన ఏలూరి కావేరి రాష్ట్ర స్థాయిలో 777 ర్యాంకు సాధించి ఎంపీవోగా ఎంపికైంది. ఏలూరి అంజిరెడ్డి సరితల పెద్ద కుమార్తె కావేరి గతంలో గ్రూపు-4లో సత్తాచాటి జూనియర్ అసిస్టెంట్‌గా ఎంపికైంది. జనగామలో విధులు నిర్వహిస్తూనే గ్రూప్స్‌కు ప్రిపేరు అవుతూవచ్చింది. గ్రూపు-3లో కూడా అర్హత సాధించింది. ఈ క్రమంలోనే గ్రూపు-2 పరీక్ష కూడా రాసింది. తాజాగా విడుదలైన గ్రూపు-2 ఫలితాల్లో సత్తా చాటి ఎంపీవోగా ఎంపికైంది.

## ఎక్సైజ్ ఎస్సైగా సిద్దెంకి యువకుడు



జనగామ కల్చరల్, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): జనగామ మండలం సిద్దెంకి గ్రామానికి చెందిన యువకుడు ఎక్సైజ్ ఎస్ఐగా ఎంపికయ్యారు. 28న విడుదలైన గ్రూప్-2 ఫలితాల్లో గ్రామానికి చెందిన సుంకరి నిర్మల-శ్రీనివాస్‌రెడ్డి దంపతుల కుమారుడు కేదారీశ్వర్‌రెడ్డి రాష్ట్ర స్థాయిలో 112వ ర్యాంకు సాధించి ఎక్సైజ్ ఎస్ఐగా ఎంపికయ్యారు. ప్రస్తుతం జనగామలోని పౌరసరఫరాల శాఖలో పని చేస్తున్న ఆయన ఏడాది పాటు కష్టపడి చదివి గ్రూప్-2కు ఎంపికయ్యాడు.

## డిప్యూటీ తహసీల్దార్‌గా శివ



పాలకుర్తి, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : ఓ వైపు ఎస్సైగా విధులు నిర్వహిస్తూనే మరోవైపు శివ డిప్యూటీ తహసీల్దార్‌గా కూటికంటి శివ ఎంపికయ్యాడు. గ్రూపు 2లో 414 మార్కులతో 25 ర్యాంకు సాధించి ఉద్యోగానికి ఎంపికయ్యాడు. జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని తిర్మలగిరి గ్రామానికి చెందిన కూటికంటి వెంకన్న, లక్ష్మీ దంపతుల మొదటి సంతానమైన శివ డిగ్రీ చేయగా, 2019లో ఎస్సైగా ఉద్యోగం సాధించాడు. మంచిర్యాలలో తొలి పోస్టింగ్ సాధించగా ప్రస్తుతం మహబూబాబాద్ టౌన్ ఎస్సైగా శివ పని చేస్తున్నాడు. అంతకు ముందు 2017లో ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలో (ఎఫ్‌సీఐ) జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం, 2018లో ఆర్పీఎఫ్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. ఉద్యోగంచేస్తూనే గ్రూప్స్‌కు ప్రిపేర్ అయ్యాడు. తండ్రి వెంకన్న వ్యవసాయం, తల్లి లక్ష్మీ గృహిణి.

## 8న కేయూలో బాలగోపాల్ స్మారక ఉపన్యాసం

కేయూ క్యాంపస్ సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): మానవ హక్కుల నేత డాక్టర్ కె.బాలగోపాల్ 8వ స్మారక ఉపన్యాసం అక్టోబరు 8న నిర్వహిస్తామని కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.



## మార్షల్ ఆర్ట్స్‌లో ప్రతిభ చూపిన పరమేష్



నటుడు సుమన్ చేతుల మీదుగా సర్టిఫికెట్ అందుకుంటున్న పరమేష్

శంభునిపేట, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : రంగశాయిపేటకు చెందిన తూముల పరమేష్ కరాటేలో ప్రతిష్ఠాత్మక సిక్స్‌డాన్ సాధించాడు. గురు షోటోకాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో జనగామ జిల్లా పాలకుర్తిలో నిర్వహించిన పదో మార్షల్ ఆర్ట్స్ ట్రైనింగ్ క్యాంపులో అత్యంత ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా వరల్డ్ ఫానకోషి షోటోకాన్ కరాటే ఆర్గనైజేషన్ వారు ఆయనకు బ్లాక్‌బెల్ట్‌లో సిక్స్ డాన్‌ను ప్రదానం చేశారు. షోటోకాన్ అకాడమీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఊరుగొండ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సోమవారం మెడల్స్ ప్రదానం చేశారు. ముఖ్య అతిథిగా సినీ నటుడు కరాటే లెజెండ్ సుమన్ తల్వార్ హాజరై పరమేష్‌కు సర్టిఫికెట్ అందించారు. 30 ఏళ్లుగా పరమేష్ కరాటే శిక్షణ ఇస్తూ ఎంతో మంది క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో అకాడమీ ఇండియా చీఫ్ హసన్ మహమ్మద్ ఇస్మాయిల్, షీ టీమ్స్ అధినేత రుద్రమదేవి, సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ చైర్మన్ లక్ష్మీ, ఖమ్మం, కరీంనగర్ జిల్లాల సీనియర్ కరాటే మాస్టర్‌లు గఫూర్, ఖాసీం, బాపురావు, రాజ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీ కరాటే కోచ్ పాయం సురేష్‌తో పాటు కరాటే మాస్టర్‌లు, క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరమేష్‌ను 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందనపూర్ణచందర్ అభినందించారు.

## గుండె వైద్యుడు మధుకు సన్మానం



డాక్టర్ కూరపాటి మధును సన్మానించిన కాశిబుగ్గ వాసులు

వరంగల్ సిటీ, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ గుండె దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ప్రముఖ గుండె వైద్య నిపుణుడు కూరపాటి మధును కాశిబుగ్గ ప్రాంత వాసులు ఘనంగా సన్మానించారు. స్థానిక వివేకానంద యోగా సేవాసంస్థ అధ్యక్షుడు కూరపాటి సుదర్శన్, శ్రీరంగనాథస్వామి దేవాలయ అభివృద్ధి కమిటీ మాజీ అధ్యక్షుడు వంగరి రవి, ఆరె రమేష్ తదితరులు మధుకు పుష్పగుచ్ఛాలిచ్చి, శాలువాతో సన్మానించారు.

## వైభవంగా వేడుకలు నిర్వహిస్తాం

### ఉత్సవ కమిటీ అధ్యక్షుడు నాగపూరి సంజయ్‌బాబు



సమావేశంలో మాట్లాడుతున్న సంజయ్‌బాబు

కరీమాబాద్, సెప్టెంబరు29(ఆంధ్రజ్యోతి): ఉర్సు గుట్ట రంగలీలా మైదానంలో మంగళవారం సద్దుల బతుకమ్మ, అదేవిధంగా అక్టోబరు 2వ తేదీ గురువారం దసరా (రావణవధ) ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తామని ఉత్సవ కమిటీ అధ్యక్షుడు నాగపూరి సంజయ్‌బాబు స్పష్టం చేశారు. సోమవారం కరీమాబాద్ నేతాజీ పరపతి సంఘం భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉత్సవాల సందర్భంగా అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. దసరా రోజు సాయంత్రం 4 గంటలకు కరీమాబాద్ రామస్వామి ఆలయం నుంచి శ్రీ సీతా సమేత రామలక్ష్మణ, హనుమత్ విగ్రహాలతో రథయాత్ర ఊరేగింపుగా రంగలీలా మైదానానికి చేరుకోవడంతో ఉత్సవాలు ప్రారంభం అవుతాయని, తదుపరి సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని, అతిథుల ప్రసంగాలు ముగిసిన తరువాత మంత్రి సురేఖ చేతుల మీదుగా సుమారు 70 అడుగుల భారీ రావణ వధ కార్యక్రమం ఉంటుందని అన్నారు. అదే విధంగా ప్రత్యేక బాణసంచా విన్యాసాలతో ప్రజలను రంజింప చేసేందుకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం గత సంవత్సరంలో నిర్వహించిన దసరా వేడుకలకు సంబంధించిన ఆదాయ-వ్యయాలతో కూడిన కరపత్రాలను కోశాధికారి మండా వెంకన్న గౌడ్ ప్రవేశపెట్టారు. ఈ సమావేశంలో కమిటీ బాధ్యులు మేడిది మధుసూదన్, వెలిదే శివమూర్తి, ట్రస్ట్ చైర్మన్ వంగరి కోటేశ్వర్, ఉపాధ్యక్షులు గోనే రాంప్రసాద్, రంజిత్‌గౌడ్, శ్రీనివాసులు, సందీప్, వెంకటేశ్వర్లు, వేణుగోపాల్, అఖిల్‌గౌడ్, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిబంధనలను పాటించాలి

నల్లబెల్లి, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : స్థానిక ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసిందని తహసీల్దార్ ముప్పు కృష్ణ, ఎంపీడీవో రవి, ఎస్సై గోవర్ధన్‌లు తెలిపారు. మండలంలోని ప్రజలు ఎన్నికల కోడ్‌ను పాటించాలని తెలియజేశారు. ప్రధానంగా సోషల్ మీడియాలో విమర్శలకు తావు ఇచ్చే పోస్టులు పెట్టొద్దన్నారు.

## కేయూ డిగ్రీ రీవాల్యూవేషన్ ఫలితాల వెల్లడి

కేయూ క్యాంపస్ సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : కాకతీయ యూనివర్సిటీ బీఏ, బీకామ్, బీఎస్సీతో పాటు ఇతర డిగ్రీ కోర్సుల మొదటి, రెండో, మూడో, నాల్గవ సెమిస్టర్ రీవాల్యూవేషన్ ఫలితాలు వెల్లడయ్యాయి. ఈ మేరకు సోమవారం ఫలితాలను విడుదల చేసి కేయూ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.



## గణిత విభాగం బీవోఎస్ చైర్మన్‌గా ప్రొఫెసర్ మల్లారెడ్డి



మల్లారెడ్డికి ఉత్తర్వులు అందజేస్తున్న వీసీ ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ రామచంద్రం

కేయూ క్యాంపస్ సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): కేయూ గణిత విభాగం బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్‌గా (బీవోఎస్)గా కేయూ మ్యాథ్స్ ప్రొఫెసర్ పి.మల్లారెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రొఫెసర్ మల్లారెడ్డి రెండేళ్ల పాటు పదవిలో కొనసాగుతారు. ఇప్పటి వరకు బీవోఎస్‌గా పనిచేసిన డాక్టర్ బీఎస్ఎల్ సౌజన్య నుంచి బాధ్యతలు చేపట్టనున్నారు. కాగా, ప్రొఫెసర్ మల్లారెడ్డి గతంలో కేయూ రిజిస్ట్రార్‌గా, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్‌గా, సైన్స్ డీన్‌గా, అదనపు పరీక్షల నియంత్రణాధికారిగా, పరీక్షల నియంత్రణాధికారిగా, వర్సిటీ పాలక మండలి సభ్యులుగా సేవలందించారు.



## కంపౌండ్‌వాల్ నిర్మాణ పనులు పూర్తిచేయాలి

### జీడబ్ల్యూఎంసీ కమిషనర్ చహత్ బాజ్‌పాయ్

వరంగల్ కార్పొరేషన్, సెప్టెంబరు 29 ( ఆంధ్రజ్యోతి) : బాలసముద్రంలోని వెహికిల్ షెడ్డు వద్ద కాంపౌండ్‌వాల్ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ చహత్ బాజ్‌పాయ్ అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ వెహికిల్ షెడ్డు ప్రాంతంలోని నిర్మిస్తున్న కాంపౌండ్ పనులతో పాటు అదే ప్రాంతంలో ఉన్న డబుల్ బెడ్‌రూం ఇండ్ల వద్ద నీటి సరఫరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. కాంపౌండ్ వాల్ పనులు ఇప్పటికే వెనకబడ్డాయని పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. డబుల్‌బెడ్ రూంలకు నగర పాలక సంస్థ నుంచి నీటిని అందించడం జరుగుతుందని, విడిగా నీటిని అందించేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. ఈ ప్రాంతంలో డ్రైయినేజీ వ్యవస్థ అధ్వానంగా ఉందని సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేసి ప్రజలకు సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్‌వో డాక్టర్ రాజేశ్, ఈఈ రవికుమార్ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY 5 గ్రేటర్ వరంగల్
మంగళవారం 30 సెప్టెంబరు 2025





ఉర్సు గుట్ట రంగలీల మైదానంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

# సంబరంగా సద్దుల పండుగ



- ఉత్సాహంగా పాల్గొన్న మహిళా లోకం
- వెల్లువలా పూలజాతర
- సప్తవర్ణ శోభితమైన పద్మాక్షి ప్రాంగణం
- ఉమ్మడి జిల్లాలో జోరుగా సద్దుల సందడి

7

# సమరానికి సై

## మోగిన స్థానిక ఎన్నికల నగరా

- అక్టోబరు 23, 27 తేదీల్లో రెండు విడతల్లో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు
- అక్టోబరు 31న, నవంబరు 4, 8 తేదీల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు
- నవంబరు 11న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల లెక్కింపు
- పోలింగ్ రోజునే గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాలు
- జిల్లాలో 11 మండలాలు, 323 గ్రామాల్లో ఏర్పాట్లు
- మొత్తం 2,753 వార్డుల్లో 3,83,738 మంది ఓటర్లు

6

## ఆడపడుచులకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు

**వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు**

వర్ధన్నపేట, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): వర్ధన్నపేట నియోజకవర్గ ఆడపడుచులందరికీ వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం హనుమకొండలో ఎమ్మెల్యే నివాస క్యాంప్ కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా సద్దుల బతుకమ్మకు కావలసిన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. తెలంగాణలోని ఆడపడుచులందరూ సంతోషంతో సద్దుల బతుకమ్మ పండుగను జరుపుకో వాలని కోరారు. ప్రకృతినే దైవంగా ఆరాధించే ఆడపడుచులు బతుకమ్మను ప్రజలు సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండేలా ప్రార్థన చేయాలని కోరారు.

## మాడవీధుల్లో నేడు సద్దుల బతుకమ్మ

వరంగల్ కల్చరల్, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి):సద్దుల బతుకమ్మ పండుగను కొన్ని ప్రాంతాల్లో సోమవారమే జరుపుకోగా, మిగిలిన ప్రాంతాల్లో మంగళవారం జరుపుకోవాడానికి ఏర్పాట్లు చేసుకున్నారు. అష్టమితిథి సూర్యోదయకాలంలో బ్రహ్మీ ముహూర్తం మంగళవారం ఉండడంతో పాటు భద్రకాళి అమ్మవారి జన్మ దినోత్సవం రోజునే బతుకమ్మ పండుగను జరుపుకోవడం సంప్రదాయంగా వస్తోంది. ఇప్పటికే భద్రకాళి మాడవీధులను కలెక్టర్, ఎమ్మెల్యేలు, మంత్రి కొండా సురేఖ పరిశీలించి మాడవీధుల ప్రాంగణంలో బతుకమ్మ వేడుకలు వైభవంగా నిర్వహించాలని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

# వైభవంగా సద్దుల బతుకమ్మ

**వెళ్లి రావమ్మా గౌరమ్మ.. వెళ్లి రావమ్మా అంటూ బతుకమ్మల నిమజ్జనం**



నర్సంపేటలోని అంగడి ఆవరణలో సద్దుల బతుకమ్మ వేడుకలో అశేషంగా పాల్గొన్న మహిళలు

నర్సంపేట, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : ఆడపడుచులకు అత్యంత ప్రీతిపాత్రమైన సద్దుల బతుకమ్మ పండగ వేడుకలు నర్సంపేట పట్టణంలో అంబరాన్నంటాయి. సోమవారం సాయంత్రం పట్టణంలోని అన్ని వార్డుల నుంచి డప్పుచప్పుళ్ళతో చిన్నారులు, యువతులు, మహిళలు, వృద్ధులు వయోభేదం లేకుండా తీరొక్కపూలతో తయారుచేసిన బతుకమ్మలను చేతబూని బతుకమ్మ వేడుకల స్థలమైన అంగడి ఆవరణకు చేరుకున్నారు. జట్లు, జట్లుగా విడిపోయి బతుకమ్మ, బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మఉయ్యాలో, చిత్తుచిత్తుల బొమ్మ శివుని ముద్దుల గుమ్మ బంగారు బొమ్మ దొరికెనమ్మో ఈ వాడలోన, రామరామ ఉయ్యాలో రామనే శ్రీరామ ఉయ్యాలో, ఒక్కేసి పువ్వేసి చందమామ రెండు జాములాయె చందమామ అంటూ లయబద్ధంగా చప్పట్లు కొడుతూ మహిళలు బతుకమ్మల చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ ఆడిపాడారు. సాయంత్రం 5.30 గంటల నుంచి రాత్రి 6.30, 7గంటల వరకు మహిళలు సద్దుల బతుకమ్మ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఒకరికొకరు వాయినాలను ఇచ్చి పుచ్చుకొని వెళ్లి రావమ్మా గౌరమ్మ వెళ్లి రావమ్మా అంటూ వేడుకొని వేడుకల సమీపంలోని మాధన్నపేట కాల్వలో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. సద్దుల బతుకమ్మ వేడుకలను పురస్కరించుకొని అంగడి సెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఆకర్షనీయంగా ఆర్చిని ఏర్పాటుచేశారు. ఇక్కడి నుంచి వేడుకల స్థలం వరకు మునిసిపల్ కమిషనర్ భాస్కర్ ఆధ్వర్యంలో మునిసిపల్ అధికారులు సిరీస్ బల్బులు, ఫ్లడ్ లైట్లను ఏర్పాటు చేయించారు. సద్దుల బతుకమ్మ వేడుకలను అధికారులు పర్యవేక్షించారు. వేడుకల స్థలం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఏసీపీ ఆదేశాల మేరకు సీఐ రఘుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఎస్సైలు, సిబ్బంది గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి వేడుకలను పర్యవేక్షించారు. మండలంలోని 19గ్రామ పంచాయతీల్లో సద్దుల బతుకమ్మ వేడుకలను మహిళలు ఘనంగా జరుపుకున్నారు.

• నర్సంపేట టౌన్ (ఆంధ్రజ్యోతి) : తీరొక్క పూలతో అలంకరించిన బతుకమ్మలు పుట్టింటికి వచ్చిన ఆడబిడ్డల చేతుల్లో అమరిపోయాయి. నర్సంపేట మండలంలోని లక్నెపల్లి, గురిజాల, మహేశ్వరం, నాగుర్లపల్లె, మాధన్నపేట, ఇటుకాలపల్లి, తదితర గ్రామాల్లో ఎనమిది రోజుల పాటు బతుకమ్మ జరుపుకొని సోమవారం చివరి రోజు సద్దుల బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. ఇళ్లలో బతుకమ్మలను అందంగా పేర్చి ఆట స్థలాల్లో ఆడిపాడారు. చెరువులు, కుంటలు, వాగుల్లో నిమజ్జనం చేసి ఇళ్లకు తిరిగి వెళ్లారు. అధికారులు ఏర్పాట్లు చేయగా ప్రజాప్రతినిధులు పర్యవేక్షించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.



మొగిలిచర్లలో బతుకమ్మ వేడుకల్లో ఆటపాటలతో మహిళలు

• వర్ధన్నపేట (ఆంధ్రజ్యోతి) : పట్టణ కేంద్రంలో సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలు అంబరానంటాయి. మహిళలు, యువతులు, చిన్నా రులు అందంగా ముస్తాబై తీరొక్క పూల బతుకమ్మలను పేర్చి తమ ఇష్ట దైవం వద్ద పెట్టి కుటుంబ సమేతంగా పూజలు చేశారు. సాయంకాలం సమయంలో పట్టణ కేంద్రంలోని రామచంద్రాస్వామి దేవాలయంలోని రంగలీల మైదానంలో మునిసిపల్ అధికారులు సద్దుల బతుకమ్మకు ఏర్పాట్లు చేయగా మహిళలు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకొని బతుకమ్మ పాటలతో ఆడారు. అధికారులు ఏర్పాటు చేసిన డీజే పాటలు మహిళల్లో మరింత ఉత్సాహాన్ని నింపింది. మహిళలు సంతోషంగా కుంటుంబ సభ్యు లతో బతుకమ్మను పూజించి చివరకు ఆకేరు వాగులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.



దమ్మన్నపేటలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

• వర్ధన్నపేట రూరల్ (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఆయా గ్రామాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మహిళలు, యువతులు, చిన్నారులు పెద్ద ఎత్తున బతుకమ్మలతో గ్రామాల్లోని కుంటలు, చెరువులు, వాగుల వద్ద బతుకమ్మ ఆడి పాటలు పాడారు. చివరి రోజు సందర్భంగా గౌరమ్మను గంగమ్మ చెంతకు చేర్చి, వాయినం ఇచ్చుకుని ప్రసాదాలు పంపిణీ చేశారు. బతుకమ్మ ఆడే చోట మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటుచేశారు.

• దుగ్గొండి (ఆంధ్రజ్యోతి): మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో మహిళలు, చిన్నారులు రంగు రంగుల పూలు సేకరించి బతుకమ్మలు పేర్చి గ్రామాల్లో కేటాయించిన ప్రదేశాల దగ్గరకు పోయి బతుకమ్మ పాటలు పాడుతూ వేడుకలు నిర్వహించారు. బతుకమ్మలను ఆయా గ్రామాల్లోని చెరువులలో నిమజ్జనం చేశారు. కొన్ని గ్రామాల్లో దాతలు బతుకమ్మలకు బహుమతులు పంపిణీచేశారు. సద్దుల బతుకమ్మలు ఆడుకునే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్థానిక ఎస్సై రావుల రణధీర్‌రెడ్డి సారథ్యంలో తగు బందోబస్తు నిర్వహించారు.

• చెన్నారావుపేట (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రంగురంగు పూలతో బతుకమ్మలను పేర్చిన మహిళలు మండల కేంద్రంలో పెద్ద మోరి వద్ద బతుకమ్మ పాటలు పాడుతూ ఆటలు ఆడారు. అనంతరం చెరువులలో నిమజ్జనం చేశారు. బతుకమ్మ వద్ద ఎలాంటి అలజడలు జరుగకుండా ఎస్సై రాజేష్‌రెడ్డి పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.



కల్లెడలో బతుకమ్మ పేర్చుతున్న ఎర్రబెల్లి దయాకర్‌రావు

• పర్వతగిరి (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆయా గ్రామాల్లో సద్దుల బతుకమ్మ సంబరాలు సోమవారం ఘనంగా జరిగాయి. మహిళలు పెద్ద ఎత్తున బతుకమ్మలతో తరలివచ్చారు. చెరువులు, కుంటల వద్ద ఏర్పాటు చేసిన ప్రాంగణాల్లో బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. మండలంలోని కల్లెడలో మండల పార్టీ అధ్యక్షుడు రాజేశ్వర్‌రావు ఇంట్లో సద్దుల బతుకమ్మను పేర్చుతుండగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వెళ్లి మహిళలతో కలిసి బతుకమ్మ పేర్చి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మోటపోతుల మనోజ్ కుమార్ గౌడ్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ జితేందర్ రెడ్డి, మాజీ సర్పంచులు శ్రీను, వెంకన్న, రాజు దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

• రాయపర్తి (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం సద్దుల బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మహిళలు సాంప్రదాయ దుస్తుల్లో బతుకమ్మలతో తరలివెళ్లి పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. అనంతరం గౌరమ్మను గంగమ్మ చెంతకు చేర్చి వాయినాలు ఇచ్చుకుని ప్రసాదాలు పంపిణీ చేశారు.

• నెక్కొండ (ఆంధ్రజ్యోతి) : మండలంలోని గ్రామాల్లో సోమవారం సద్దుల బతుకమ్మ పండుగ పర్వదినాన్ని మహిళలు జరుపుకున్నారు. తీరొక్క పూలతో, రంగు రంగుల కాగితాలతో అలంకరించిన బతుకమ్మలను ఆయా గ్రామాల్లోని ఊర చెరువుల వద్దకు తీసుకెళ్లిన మహిళలు ఆటపాటలతో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. గంగమ్మ వడికి గౌరమ్మను సాగనంపారు. బతుకమ్మలను చెరువుల్లో నిమజ్జనం చేశారు. నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి సదానందంతో పాటు ఆయా గ్రామాల కార్యదర్శులు చెరువుల వద్ద విద్యుత్ లైట్లను అలంకరించి ఏర్పాట్లు చేశారు.

• గీసుగొండ (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాల్లో శరన్నవరాత్రి 9వ రోజు వేడుకలను పురస్కరించుకొని సద్దుల బతుకమ్మలను ఘనంగా నిర్వహించారు. గ్రామాల సమీపంలో, ఆలయాల వద్ద బతుకమ్మ వేడుకుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసి డీజేలను పెట్టారు. మహిళలు బతుకమ్మలను పోటీపడి తీరొక్క పుష్పాలతో అందంగా ముస్తాబు చేశారు. గౌరమ్మ తల్లికి పూజలు చేసిన అనంతరం వేడుకల స్థలాలకు బతుకమ్మలతో మహిళలు తరలివెళ్లి ఆటపాటలతో హోరెత్తించారు.

• నల్లబెల్లి (ఆంధ్రజ్యోతి): తెలంగాణ సంస్కృతి, సంప్రదాయ, ఆత్మ గౌరవ ప్రతీకకు నిలువుటద్దమైన సద్దుల బతుకమ్మ పండుగను మండలంలోని ఆడపడుచులందరు అత్యంత వైభవంగా జరుపుకున్నారు. తంగేడు, గునుగు, బంతి తదితర పూలతో బతుకమ్మను అందంగా పేర్చి ఆడబిడ్డలందరూ చెరువుల వద్దకు తీసుకెళ్లి క్రమ పద్ధతిగా బతుకమ్మలను ముందు పెట్టుకొని వాటి చుట్టూ లయబద్ధంగా అద్భుతమైన బతుకమ్మ పాటలు పాడారు.

• ఖానాపురం (ఆంధ్రజ్యోతి) : మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలను మహిళలు ఘనంగా జరుపుకున్నారు. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఊరువాడ మహిళలంతా కలిసి చెరువులు, కాల్వల వద్దకు వచ్చి ఆడిపాడి మళ్లీ రావమ్మా అంటూ బతుకమ్మలను సాగనంపారు. బతుకమ్మల సందర్భంగా అన్ని గ్రామాల్లో ఎస్సై రఘుపతి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# సమరానికి సై

- **మోగిన స్థానిక ఎన్నికల నగరా**
- **అక్టోబర్ 23, 27 తేదీల్లో రెండు విడతల్లో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు**
- **అక్టోబర్ 31న, నవంబర్ 4, 8 తేదీల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు**
- **నవంబర్ 11న జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల లెక్కింపు**

మామునూరు, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): వరంగల్ జిల్లాలో పల్లెపోరుకు రంగం సిద్ధమైంది. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికలకు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం సోమవారం షెడ్యూల్‌ను విడుదల చేసింది. మొదట ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించి, ఆ తర్వాత వార్డులు, సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని ఈసీ నిర్ణయించింది. అక్టోబర్ 9న ఎన్నికల ప్రక్రియ ప్రారంభమై నవంబర్ 11న ముగుస్తుంది. అక్టోబర్ 23న ఎంపీటీసీ, జడ్పీటీసీ తొలి విడత పోలింగ్, 27న రెండో విడత పోలింగ్ ఉంటుంది. ఈ క్షణం నుంచే ఎన్నికల నిబంధనలు అమలులోకి వస్తాయని ఎన్నికల ప్రధాన అధికారి పేర్కొన్నారు. అక్టోబరు 9 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది.

**షెడ్యూల్ ఇలా..**

వరంగల్ జిల్లాలో 11మండలాలు, 323 గ్రామాలు, 2,753 వార్డులు ఉండగా 3,83,738 మంది ఓటర్లు ఉన్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను రెండు విడతల్లో నిర్వహిస్తారు. అక్టోబర్ 9వ తేదీన ఎంపీటీసీ నామినేషన్లు స్వీకరించి 23న ఎన్నికలు నిర్వహిస్తారు. అక్టోబర్ 13న జడ్పీటీసీ నామినేషన్లు స్వీకరించి 27న ఎన్నికలు నిర్వహిస్తారు. ఇక పంచాయతీ ఎన్నికలు మూడు విడుతలుగా నిర్వహిస్తారు. మొదటి విడత అక్టోబరు 17న నామినేషన్లు స్వీకరించి 31న ఎన్నికలు నిర్వహిస్తారు. రెండో విడతలో అక్టోబరు 21న నామినేషన్లు స్వీకరించి నవంబర్ 4న పోలింగ్, మూడో విడత అక్టోబర్ 25 న నామినేషన్ల స్వీకరణ చేపట్టి నవంబరు 8న ఎన్నికలు నిర్వహించి అదే రోజు ఫలితాలు ప్రకటిస్తారు. నవంబరు 11న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఫలితాలు ప్రకటిస్తారు.

**ఏర్పాట్లలో అధికారులు..**

జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగడంతో గ్రామ పంచాయతీలు, వార్డులు, ఓటర్ల జాబితాను జిల్లా యంత్రాంగం సిద్ధం చేసింది. కాగా 2024 ఫిబ్రవరి 1న సర్పంచులు, జూన్ 31న ఎంపీటీసీల పదవీ కాలం ముగిసింది. అప్పటినుంచి గ్రామాలలో అధికారుల పాలన సాగుతోంది. ప్రస్తుతం పంచాయతీలలో ఆశావహుల సంఖ్య పెరిగే అవకాశాలు ఉన్నాయి.

## ఆధ్యాత్మిక చింతనను పెంపొందించుకోవాలి



అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

రాయపర్తి, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను పెంపొందించుకుని భక్తి భావాన్ని పంచాలని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి సూచించారు. సోమవారం మండలంలోని తిర్మలాయపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నవరాత్రి పర్వదినాలు, మనకు ధైర్యం, శక్తి సమైక్యతను ప్రసాదించే శుభదినాలని తెలిపారు. సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ కలిసి ఈ ఉత్సవాలను జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. సంప్రదాయ పండుగలను భావి తరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో బిల్లా సుధీర్ రెడ్డి, హమ్యానాయక్, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతీ అవతారంలో దుర్గామాత




పూజలు చేస్తున్న మహిళలు

వర్ధన్నపేట (ఆంధ్రజ్యోతి) : వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు అమ్మవారు సరస్వతి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకుడు కలకోట గోపాలచారి శ్రవణ్‌లు పిల్లలకు అక్షరాభ్యాసం చేయించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. లింగం రజిత, సోమ సురేందర్‌రెడ్డి దంపతులు పిల్లలకు పుస్తకాలు, పలకలు, పెన్నులు పంపిణీ చేశారు. విశ్వ హిందు పరిషత్ వర్ధన్నపేట ప్రకరణ ఆధ్వర్యంలో ఆయుధ పూజ చేసి మహిషాసుర మర్దినీ పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు, ప్రజలు, దుర్గామాత కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

• నెక్కొండ (ఆంధ్రజ్యోతి) : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నెక్కొండలోని శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయంలో నెలకొన్న దుర్గాదేవిని సోమవారం భక్తులు సరస్వతీ మాత రూపంలో అలంకరించి పూజలు జరిపారు. మండలంలోని పలు గ్రామాల్లో దుర్గాదేవి అమ్మవారిని పాఠ్యపుస్తకాలు, నోటుబుక్స్, పెన్నులతో అలంకరించి భక్తులు పూజలు జరిపారు. పనికర గ్రామంలో దుర్గాదేవి విగ్రహం వద్ద దుర్గామాత కమిటీ, అరుణకుమారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ అర్చకుడు బూర్గుపల్లి శ్రావణ్‌శాస్త్రి పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో పెద్దలతో పాటు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంద్ర ధనస్సు సొగస్సు.. పులకించిన మనస్సు



ధర్మారం వద్ద కనువిందు చేస్తున్న ఇంద్రధనస్సు

గీసుగొండ , సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : శ్రావణ మేఘం జల్లు కురియగా- ఇంద్రధనస్సే. వెల్లివిరియగా అం టూ సాగే గీతం మనస్సును ఆనంద డోలికల్లో పరవ శింపచేస్తుంది. ఆ ఇంద్రధనస్సు ఆకాశంలో వెల్లివిరిస్తే కంటికి కనువిందు చేస్తూ.. మనస్సును పులకింప చేస్తుంది. అటువంటి ఇంద్రధనస్సు ధర్మారం వద్ద ఆకాశంలో సోమవారం కనువిందు చేసింది. చిరుజల్లు పడిన అనంతరం ఆకాశంలో ఏర్పడిన ఇంద్రధనస్సు తన సొగస్సుతో చూపరుల మనస్సును పులకింప చేయగా ఆ దృశ్యాన్ని ఆంధ్రజ్యోతి కెమెరాలో బంధించింది.

## డబ్బు, మద్యం పంచకుండా స్థానిక ఎన్నికల్లో పోటీ చేయాలి

నల్లబెల్లి, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : ఈసారి జరిగే స్థానిక ఎన్నికల్లో పలు పార్టీల అభ్యర్థులు డబ్బు, మద్యం పంచకుండా పోటీచేసి గెలవాలని జిల్లా బీసీ హక్కుల సాధన సమితి ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గెలుపే లక్ష్యంగా ఓటర్లకు విచ్చలవిడిగా డబ్బు, మద్యాన్ని ఎర వేసి ఓట్లను కొనే అత్యంత హీనమైన సంస్కృతిని విడిచిపెట్టాలని పోటీచేసే అభ్యర్థులకు సవినయంగా మనవి చేస్తున్నామన్నారు. రాబోయే సర్పంచ్, ఎంపీటీసీ. ఎంపీపీ, జడ్పీటీసీ అభ్యర్థులు గ్రామాల్లో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ఏ విధంగా చేస్తారో ప్రజలకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు చీకటి ప్రకాష్, పరికి కోర్నెల్, పైనాల వీరస్వామి, నాగెల్లి శ్రీనివాస్, బొడిగే సమ్మయ్య, పొన్నాల మహిపాల్, కోల లింగయ్య, భూస కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కుమారస్వామి

# గ్రామాల వార్డుల రిజర్వేషన్లు

వర్ధన్నపేట రూరల్, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని 18 గ్రామాల్లో ఆయా వార్డుల వారిగా రిజర్వేషన్లను ఎంపీడీవో వెంకటరమణ తెలిపారు. అంబేడ్కర్ నగర్‌లో 1వ వార్డు (జనరల్ మహిళ), 2 (జనరల్ మహిళ, 3 (జనరల్), 4 (జనరల్), 5 (ఎస్సీ జనరల్), 6 (ఎస్సీ మహిళ), 7 (ఎస్సీ మహిళ), 8 (ఎస్సీ జనరల్). బండౌతపురంలో 1 (జనరల్ మహిళ), 2 (బీసీ జనరల్), 3 (బీసీ మహిళ), 4 (బీసీ జనరల్), 5 (ఎస్సీ మహిళ), 6 (ఎస్సీ జనరల్), 7 (ఎస్సీ మహిళ), 8 (ఎస్సీ జనరల్ ), 9 (ఎస్సీ జనరల్), 10 (బీసీ మహిళ). చంద్రు తండాలో 1 (ఎస్టీ జనరల్), 2 (ఎస్టీ మహిళ), 3 (ఎస్టీ జనరల్), 4 (ఎస్టీ మహిళ), 5 (ఎస్టీ మహిళ), 6 (ఎస్టీ జనరల్), 7 (ఎస్టీ మహిళ), 8 (ఎస్టీ జనరల్). చెన్నారంలో 1 (బీసీ మహిళ), 2 (బీసీ మహిళ), 3(జనరల్ మహిళ), 4 (బీసీ జనరల్), 5 ((బీసీ మహిళ), 6 (ఎస్సీ మహిళ), 7 (ఎస్సీ జనరల్), 8 (బీసీ జనరల్), 9 (జనరల్), 10(జనరల్). దమ్మన్నపేటలో 1 (జనరల్), 2 (జనరల్ మహిళ), 3 (జనరల్), 4 (బీసీ మహిళ), 5 (బీసీ మహిళ), 6 (ఎస్సీ జనరల్), 7 (బీసీ జనరల్), 8 (ఎస్సీ మహిళ), 9 (బీసీ జనరల్), 10 (జనరల్ మహిళ), 11 (బీసీ మహిళ), 12 (ఎస్సీ జనరల్). దివిటిపల్లిలో 1 (ఎస్సీ జనరల్), 2 (జనరల్ మహిళ), 3 (బీసీ మహిళ), 4 (ఎస్సీ మహిళ), 5 (బీసీ జనరల్), 6 (బీసీ మహిళ), 7 (జనరల్), 8 (జనరల్). ఇల్లందలో 1 (బీసీ జనరల్), 2 (జనరల్ మహిళ), 3 (బీసీ మహిల), 4 (ఎస్సీ జనరల్), 5 (బీసీ మహిళ), 6 (ఎస్సీ జనరల్), 7 (బీసీ మహిళ), 8 (బీసీ జనరల్), 9 (జనరల్), 10 (జనరల్), 11 (జనరల్ మహిళ), 12 (బీసీ జనరల్), 13 (ఎస్సీ మహిళ), 14 (జనరల్ మహిళ). కడారిగూడెంలో 1 (ఎస్సీ జనరల్), 2 (జనరల్ మహిళ), 3 (జనరల్ మహిళ), 4 (బీసీ జనరల్), 5 (జనరల్), 6 (ఎస్సీ మహిళ), 7 (ఎస్సీ జనరల్), 8 (ఎస్సీ మహిళ). కాషగూడెంలో 1 (జనరల్), 2 (జనరల్), 3 (జనరల్ మహిళ), 4(జనరల్ మహిళ), 5 (బీసీ మహిళ), 6 (బీసీ జనరల్ ), 7 (బీసీ మహిళ), 8 (బీసీ జనరల్ ). కట్ర్యాలలో 1 (బీసీ జనరల్), 2 (బీసీ మహిళ), 3 (జనరల్), 4 (బీసీ మహిళ), 5 (జనరల్ మహిళ), 6 (బీసీ మహిళ ), 7 (జనరల్), 8 (ఎస్సీ మహిళ ), 9 (బీసీ జనరల్), 10 (ఎస్టీ జనరల్). కొత్తపెల్లిలో 1(బీసీ మహిళ), 2 (జనరల్ మహిళ), 3 (బీసీ మహిళ), 4 (జనరల్), 5 (బీసీ జనరల్ ), 6 (జనరల్), 7 (ఎస్సీ జనరల్), 8 (ఎస్సీ మహిళ ), 9 (బీసీ మహిళ), 10 (బీసీ జనరల్). ల్యాబర్తిలో 1 (బీసీ మహిళ), 2 (బీసీ మహిళ), 3 (ఎస్టీ జనరల్), 4 (ఎస్సీ మహిళ), 5 (ఎస్సీ మహిళ), 6 (ఎస్సీ జనరల్ ), 7 (బీసీ జనరల్), 8 (జనరల్ మహిళ ), 9 (బీసీ జనరల్), 10 (జనరల్). నల్లబెల్లిలో 1 (బీసీ జనరల్), 2 (ఎస్సీ జనరల్ ), 3 (ఎస్సీ మహిళ), 4 (జనరల్), 5 (బీసీ మహిళ), 6 (బీసీ మహిళ ), 7(బీసీ మహిళ), 8 (జనరల్), 9 (ఎస్సీ జనరల్), 10 (జనరల్ మహిళ), 11 (జనరల్ మహిళ), 12 (బీసీ జనరల్). రామవరంలో 1 (ఎస్సీ జనరల్), 2 (బీసీ జనరల్ ), 3 (బీసీ మహిళ), 4 (జనరల్ మహిళ), 5 (బీసీ మహిళ), 6 (ఎస్సీ మహిళ), 7 (జనరల్), 8 (బీసీ జనరల్). రాంధాన్ తండాలో 1 (ఎస్టీ జనరల్), 2 (ఎస్టీ మహిళ), 3 (ఎస్టీ జనరల్), 4 (ఎస్టీ మహిళ), 5 (ఎస్టీ మహిళ), 6 (ఎస్టీ జనరల్), 7 (ఎస్టీ జనరల్), 8 (ఎస్టీ మహిళ). రామోజీ కుమ్మరిగూడెం తండా 1 (బీసీ జనరల్), 2 (జనరల్), 3 (జనరల్ మహిళ), 4 (ఎస్టీ మహిళ), 5 (ఎస్టీ జనరల్), 6 (ఎస్టీ మహిళ), 7 (ఎస్టీ జనరల్), 8 (బీసీ మహిళ). ఉప్పరపల్లిలో 1 (బీసీ జనరల్), 2 (బీసీ మహిళ), 3 (జనరల్ మహిళ), 4 (జనరల్), 5 (బీసీ జనరల్), 6 (బీసీ మహిళ), 7 (బీసీ మహిళ), 8 (ఎస్సీ జనరల్), 9 (ఎస్సీ జనరల్), 10 (ఎస్సీ మహిళ). వెంకట్రావుపల్లిలో 1 (బీసీ జనరల్), 2 (ఎస్సీ జనరల్), 3 (జనరల్ మహిళ), 4 (బీసీ మహిళ), 5 (బీసీ మహిళ), 6 (బీసీ జనరల్ ), 7 (జనరల్ ), 8 (జనరల్ మహిళ ).